# 22

# తూరు: అంగలార్చుచున్న ఓడలు

## (యెషయా 23)

తూరు ఫెనీకే దేశంలో ఒక ప్రధానమైన రాష్ట్రమైయున్నది. కర్మెలు కొండ ఉత్తరంగా ముప్పై ఐదు మైళ్ళ దూరంలో ఉన్నది. పట్టణంలో ప్రాముఖ్యమైన భాగం మంచి భూభాగంలో నిర్మించబడినది. కోట మాత్రం సముద్ర తీరప్రాంతానికి సమీపంగా ఒక ద్వీపం పై ఉనికి కలిగియున్నది. ఇశ్రాయేలీయులు పాలస్తీనాలో అడుగు పెట్టిన ఫెనీకేవారు సముద్ర ప్రాంతం పురావస్తు సామగ్రిని భద్రపర్చుటలో దిట్ట. మధ్యధరా తీర ప్రాంతమంతటిని వారు కాలనీలతో నింపి నివాస యోగ్యంగ చేసుకున్నారు. ముఖ్యంగా ఉత్తర ఆఫ్రీకాలోని కార్తెజే, స్పెయిన్‌లోని తర్షీషు కూడ దీంట్లో భాగాలే. వారు తీరప్రాంత పట్టణాలతో వాణిజ్యం చేసి ధనం ఆర్జించి ఆ ప్రాంతమంతా కాలనీలతో నింపివేశారు.

తూరు రాజైన హీరాముతో దావీదు, సొలొమోనులు మంచి స్నేహ సంబంధాలు పెంపారజేసుకున్నారు (1 రాజుల 5:1). సొలొమోను యొక్క రాజమందిర నిర్మాణమునకు, దేవాలయం కట్టడానికి దేవదారు మరియు సరళపు మ్రానులను హీరాము సరఫరాచేసినాడు (1 రాజులు 5:8-10). రాతి కట్టడ పనిలో హీరాము సేవకులు సేవలందించారు (1 రాజులు 5:18).

దురదృష్టివశాత్తు, ఇశ్రాయేలుపై ఫెనీకే వారి దుష్ప్రభావం ఎంతోవున్నది. సొలొమోను పరాయి స్త్రీలతో సాంగత్యం చేయడంవలన ఎంతో నష్టం సంభవించింది. వారు సీదోనీయులు ఆరాధించే దేవతయైన అష్తోరెతును ఆరాధించుటకు సొలొమోను శోధించబడినాడు.[1] ఇశ్రాయేలు రాజైన ఆహాబు సీదోనీయుడైన ఎత్బయలు కుమార్తెయైన యెజెబెలును వివాహమాడి నాడు. దానివలన జరిగిన నష్టమేమనగా, ఆమె ఇశ్రాయేలుతో బయలు ఆరాధన ప్రవేశ పెట్టింది, పరిచయం చేసింది (1 రాజులు 16:31, 32; 18:4; 19:1, 2; 21:25).

తూరును గూర్చిన దేవోక్తులన్నింటిలో చేర్చడం కూడ సబబు అనిపిస్తుంది. తూర్పున ఉన్న బబులోను, పడమరయున్న తూరు ఈ రెండూ ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన వాటిలో చేరిపోయాయి. ఆ రెండింటి గర్వం వాటి నాశనానికి దారితీసింది. యెషయాతోపాటు కలిసి యితర ప్రవక్తలు సైతం తూరు యొక్క పతనాన్ని గురించి ప్రవచించినారు (యిర్మీయా 47:4; యెహెజ్కేలు 26:4; జెకర్యా 9:3, 4).

### తూరు యొక్క పతనాన్ని గురించిన అంగలార్పు (23:1-7)

తూరునుగూర్చిన దేవోక్తి
-తర్షీషు ఓడలారా, అంగలార్చుడి
తూరు పాడైపోయెను
ఇల్లయినను లేదు ప్రవేశమార్గమైనను లేదు
కిత్తీయుల దేశమునుండి ఆ సంగతి వారికి వెల్లడి చేయబడెను.

సముద్రతీరవాసులారా, అంగలార్చుడి
సముద్రము దాటుచుండు సీదోను వర్తకులు తమ
సరకులతో నిన్ను నింపిరి
షీహోరు నది ధాన్యము నైలునది పంట
సముద్రముమీద నీలోనికి తేబడుచుండెను
తూరువలన జనములకు లాభము వచ్చెను.
సీదోనూ, సిగ్గుపడుము, సముద్రము సముద్రదుర్గము మాటలాడుచున్నది
–నేను ప్రసవవేదనపడనిదానను పిల్లలు కననిదానను
యౌవనస్థులను పోషింపనిదానను
కన్యకలను పెంచనిదానను.
ఆ వర్తమానము ఐగుప్తీయులు విని తూరును గూర్చి మిక్కిలి దుఃఖింతురు.
తర్షీషునకు వెళ్లుడి సముద్రతీరవాసులారా, అంగలార్చుడి.
నీకు సంతోషము కలుగజేసిన పట్టణమిదేనా?
ప్రాచీన కాలముననుండిన పట్టణమిదేనా?
పరదేశనివాసముచేయుటకు దూరప్రయాణముచేసినదిదేనా?

"తర్షీషు ఓడలారా, అంగలార్చుడి" (1 వచనం) అంటూ ఈ దేవోక్తి ప్రారంభమవుతుంది. పురాతన కాలంనుండి కూడ ఈ తర్షీషు ఓడలు వాణిజ్యం నిమిత్తం వాడబడే బహు పెద్దవైన ఓడలు. అవి సుదూర ప్రాంతాలకైన అవలీలుగా ప్రయాణం చేయగల సమర్థవంతమైనవి. ఆ రోజుల్లో తర్షీషు రేవుకు ఎంతో పురాతనమైనదిగా పేరు ప్రతిష్టలున్నవి (యోనా 1:3 చూడు). యెషయా యింకా యిలా అన్నాడు, "తూరు పాడైపోయెను, ఇల్లయినను లేదు, ప్రవేశ మార్గమైనను లేదు." యెషయా ప్రవచనం ప్రకారం అది ఎలా నాశనం చేయబడబోవుచున్నదో అంత వివరణాత్మకంగాలేదు. క్రీ.పూ. ఏడవ శతాబ్దంనుండి అనేకులు తనపై దండెత్తిన చేదు అనుభవాలతో తూరు తల్లడిల్లింది. క్రీ.పూ. 332లో పేరు ప్రఖ్యాతలు గాంచిన అలెగ్జాండర్ చక్రవర్తి దీని అంతిమ ఆఖరి నాశనాన్ని స్వయంగా చేసి సాధించాడు. ఆఖరి పతనానికి కారకుడయ్యాడు.

తూరు నాశనమైనందుచేత, దాని నావిక బలం నాశనమైనందున మధ్యధరా ప్రాంతం ఆర్థికవ్యవస్థ పూర్తిగా ధ్వంసమైపోయింది. ఎంతో విస్తారమైన ధాన్యాన్ని ఐగుప్తు ఫెనీకే ఓడలపై ఎగుమతి చేసుకున్నది. తర్వాత రోము మరియు యెషయా కాలం నాటి అనేక పట్టణాలు ఐగుప్తునుండి ధాన్యాన్ని దిగుమతిచేసుకుంటూ ఈ ఐగుప్తు పై ఆధారపడినవి (2–6 వచనాలు).

"నీ సంతోషభరితమైన పట్టణమిదేనా?" అంటూ ప్రవక్త ప్రశ్నిస్తున్నాడు (7 వచనం). నాశనం ప్రపంచమంత ప్రకంపన తరంగాలను కలిగించింది. ఎందుచేతనంటే, అది అనేక తరాలుగా అనేక ప్రాంతాల్లో విస్తరించి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నది కాబట్టి.

## ప్రభువు నొద్దనుండి తీర్పు (23:8–12)

దాని వర్తకులు రాజసమానులు
దాని వ్యాపారులు భూనివాసులలో ఘనులు.
కిరీటముల నిచ్చుచుండు తూరుకు ఈలాగు చేయనెవడు ఉద్దేశించెను?

సర్వసౌందర్య గర్వాతిశయమును అపవిత్రపరచుటకును
భూమిమీదనున్న సర్వఘనులను అవమానపరచుటకును
సైన్యములకధిపధియగు యెహోవా ఈలాగు చేయనుద్దేశించెను.
తర్షీషుకుమారీ, నీ దేశమునకిక నడికట్టు లేకపోయెను
నైలునది ప్రవహించునట్లు దానిమీద ప్రవహించుము.
ఆయన సముద్రముమీద తన చెయ్యి చాపెను
రాజ్యములను కంపింపజేసెను
కనానుకోటలను నశింపజేయుటకు
యెహోవా దాని గూర్చి ఆజ్ఞాపించెను. మరియు ఆయన
–సీదోను కన్యకా, చెరపబడినదానా,
నీకికను సంతోషముండదు నీవు లేచి కిత్తీముకు దాటిపొమ్ము
అక్కడనైనను నీకు నెమ్మది కలుగదు.

ఎందుకిదంతా జరిగింది, యిదంతా జరగడానికి పథకం వేసింది ఎవరు? (8 వచనం) అంటూ దేశాలన్ని అడుగుతున్నాయి. ప్రపంచమంతటిలో తూరు గొప్ప శక్తివంతమైన దేశంగావుంది. ముఖ్యంగా మధ్యధరా తీరప్రాంతాలన్నిటిలోకెల్లా పేరు ప్రతిష్ఠలుగలది తూరు.

"యెహోవా ఈలాగు చేయనుద్దేశించెను" (9 వచనం) అంటూ తూరు యొక్క పతనానికిగల కారణాన్ని యెషయా స్పష్టంగా సూచిస్తున్నాడు. మానవుని గర్వం పేరు ప్రతిష్ఠతలు దేవుని దృష్టిలో ఎంతో మలినమైనవిగాను వ్యర్థమైనవిగాను ఉంటాయి.

ఈ నాశనం ఫెనీకేవరకు మాత్రమే పరిమితం కాదు (10–12 వచనాలు). ఇది దూరప్రాంతాలైన తర్షీషు మరియు కానాను వరకు వ్యాపిస్తుంది. ఆ రోజున ఏలాంటి విశ్రాంతి కనిపించదు, ఉండదు కూడ.

## నాశనం తర్వాత జరగబోవు పునరుద్ధరణ (23:13–18)

ఇదిగో కల్దీయుల దేశమును చూడుము వారికను జనముగా ఉండరు. అష్షూరీయులు దానిని అడవిమృగములకు నివాసముగా చేసియున్నారు. వారు కోటలు కట్టించి దాని నగరులను పడగొట్టియున్నారు.

తర్షీషు ఓడలారా, అంగలార్చుడి, మీ దుర్గము పాడైపోయెను. ఒక రాజు ఏలు బడిలో జరిగినట్లు తూరు ఆ దేశమున డెబ్బది సంవత్సరములు మరవబడును. డెబ్బది సంవత్సరములైన తరువాత వేశ్యల కీర్తనలో ఉన్నట్లు జరుగును, ఏమనగా:

మరవబడిన వేశ్యా, సితారాతీసికొని పట్టణములో తిరుగులాడుము. నీవు జ్ఞాపకమునకు వచ్చునట్లు ఇంపుగా వాయించుము. అనేక కీర్తనలు పాడుము.

డెబ్బది సంవత్సరముల అంతమున యెహోవా తూరును దర్శించును.

అది వేశ్యజీతమునకు మరల భూమిమీదనున్న సమస్త లోక రాజ్యములతో వ్యభిచారము చేయును. వేశ్యజీతముగా ఉన్న దాని వర్తకలాభము యెహోవాకు ప్రతిష్ఠితమగును. అది కూర్చబడదు ధననిధిలో వేయబడదు.

యెహోవా సన్నిధిని నివసించువారికి సంతుష్టి ఇచ్చు భోజనమునకును ప్రశస్త వస్త్రములకును ఆ పట్టణపు లాభము అధారముగా నుండును.

13 మరియు 14 వచనాల్లో వివరించబడిన నాశనం అనే వాస్తవం తూర్పుగావున్న ప్రాంతంలో (కల్దియా) మరియు పశ్చిమాన సదూర ప్రాంతమైన (తర్షీషుతో) సంభవిస్తుంది.

"వేశ్యా కీర్తన" (15 వచనం) పాడుకుంటూ తూరు అంతటా తిరుగుతుంది అంటూ ప్రవక్త ప్రకటిస్తున్నాడు. ఈలాంటి అసభ్యకరమైన వ్యాఖ్య చేయడానికి వెనుకయున్న అర్థమేమనగా, మర్చిపోబడిన వేశ్య తనను మరలా జ్ఞాపకం చేసుకొన్నట్లు ప్రాధేయపడటం లాంటిదని గ్రహించవచ్చు. ఆ విధంగా మరువబడిన స్త్రీ ఒక సితార తీసుకొని "అనేక కీర్తనలు" పాడుకుంటూ తనను అందరూ గుర్తించాలంటూ తిరుగులాడుచున్నది.

H. C. Leupold ఈ 15 నుండి 17 వచనాలవరకు చెప్పబడిన "డెబ్బై సంవత్సరాలు" అనేదాని ఆంతర్యాన్ని గ్రహిస్తూ "దేవుడు తన డెబ్బై సంవత్సరాల నడిపింపు ద్వారా తన ఉద్దేశాన్ని నెరవేర్చుకోవడాన్ని సూచిస్తుందంటున్నాడు."[2] John T. Willis కూడ "డెబ్బై సంవత్సరాలనేది, యెషయా ఉద్దేశంలో బబులోను యొక్క డెబ్బై సంవత్సరాల పరిపాలనయి యుంటుంది (క్రీ.పూ. 605-539)" అని అంటున్నాడు.[3]

18వ వచనాన్ని గురించి కొంత అసంతృప్తికరమైన వివరణలు యివ్వబడ్డాయి. Homer Hailey గారు ఒక శ్రేష్ఠమైన వివరణ యిచ్చియుండవచ్చు:

> యెహోవా ఎంతగా తీర్పు తీర్చి ముగించిన పిదప దాన్ని మరలా పునరుద్ధరించి, తిరిగి నిర్మించడం అనేది బహుశ ఒక వ్యాపారి అనుసరించే ఉద్దేశం విధానంలాంటిది కాకపోవచ్చు సుమా! యెహోవా తన ఉద్దేశాన్ని నెరవేర్చుకోవడానికి కేవలం వారి మేలు కోరి వాణిజ్యపరమైన విధానాన్ని ప్రతిష్ఠించి పనిచేస్తాడు. మనకు దేవుని గురించి ఆయన విధానాలను గురించి తెలిసినంతవరకు గమనించినట్లయితే యిది ఎంతో వాస్తవంగా సబబుగా కనిపిస్తుంది.[4]

---

సూచనలు

[1]సీదోను రెండవ పెద్దదైన ఫెనికే పట్టణం. ఇది తూరుకు 25 మైళ్ళ ఉత్తరంగావున్నది. [2]H. C. Leupold, *Exposition of Isaiah: Chapters 1-39* (Grand Rapids, Mich.: Baker Book House, 1974), 369. [3]John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 263. డెబ్బై సంవత్సరాల పై మంచి వివరణను James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Isaiah,* James Burton Coffman Commentaries, The Major Prophets, vol. 1 (Abilene, Tex.: ACU Press, 1990), 213-14. [4]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 94.

---

## వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

---

**❖❖❖ అంగలార్పు ఓడలు ❖❖❖**
**(23 అధ్యాయం)**

ఈ ప్రవచనం ఎలా ప్రారంభమవుతుందంటే, “తూరును గూర్చిన దేవోక్తి - తర్షీషు ఓడలారా, అంగలార్చుడి” (1ఎ వచనం). తూరు సముద్ర తీర ప్రాంతమందు నిర్మించబడిన పట్టణం, అది ఓడల నిర్మాణానికి ప్రసిద్ధిచెందియున్నది. దాని పేరు ప్రతిష్ఠలు నలుదిక్కుల వ్యాపించాయి. ప్రపంచ దేశాలు దాని యొక్క శాస్త్ర పరిజ్ఞానాన్ని బట్టియు ప్రతిష్ఠాత్మకమైన నావికా విధానం మీద ఆధారపడ్డాయి.

అలాంటప్పుడు ఓడలెందుకు అంగలార్చవలెను? ఆ దేశం త్వరలో నాశనముకాబోతుంది. యిక ఓడలు బైట ప్రాంతాలకు పంపబడవు. ఈ ప్రవచన సరళి ఎలావుందంటే తూరునకు సహకరించే దేశాలకు గుండెనొప్పి కలిగించేదిగావుంది. “సర్వసౌందర్య గర్వాతి శయమును అపవిత్రపరచుటకును భూమిమీదనున్న సర్వఘనులను అవమానపరచుటకును సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు చేయనుద్దేశించెను” (9 వచనం).

తూరు పైకిచ్చిన తీర్పు ద్వారా మనమేం నేర్చుకుంటున్నాం?

*కళానైపుణ్యం జీవిత పరమార్థం మాత్రం కాదు సుమా.* తూరు ప్రజలు మాత్రం ఎంతోగొప్ప కళా నైపుణ్యం గలవారు. ప్రపంచ వ్యాప్తంగా గౌరవాన్ని చొరగొన్నారు. వారు పాపాన్నిబట్టి వారిని శిక్షించి వారి అభివృద్ధిని అడ్డగించాడు.

*దేశాల్లో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవడమే కాదు జీవిత మార్గం.* తూరు యొక్క అభివృద్ధి దేశాల్లో గొప్ప అసూయను రేకెత్తించినది కాని దేవునితో వారికున్న వ్యవహారాలు దానిని నాశనానికి దారి తీశాయి. ఒక దేశంగాని అనేక దేశాలు గాని వాటిపట్ల దేవునికున్న ఉద్దేశాలను మాత్రం త్రిప్పికొట్టలేవు.

*ఎంతో గొప్ప ధనసంపదలు ఖర్చుచేయగల్గినా అనుకున్నది సంపాదించడం అసాధ్యం.* అనేకుల దృష్టిలో తూరు అన్నిటిలో విజయవంతమైనదన్న నానుడి స్థిరపడిపోయింది. దాని ప్రజలు కూడ ప్రపంచ వాణిజ్యంలో నిష్ణాతులైయున్నారు, డబ్బు లావేదేవీలు బాగా సాగుతున్నాయి. తూరులోని ఆర్థికవ్యవస్థ స్థిరంగా ఉన్నది. ముఖ్యంగా దేవుడు - ఏ దేవుడ్నయితే వారు ఆరాధించడం లేదో - ఆయన వారిని లెక్కలు అడుగుచున్నాడు.

*ఏదో మత నిష్ఠ కలిగి జీవించడం అనేది మంచి జీవితానికి మర్మముకాదు.* తూరు బహు మత నిష్ఠ కలిగియున్నది. వాస్తవానికి చెప్పాలంటే పురాతన ప్రపంచం గొప్ప మత నిష్ఠతో జీవించింది. అది వారికి అనాదిగా వచ్చిన లక్షణమే. మహా గొప్ప మత నిష్ఠగలవారని స్పష్టంగా చెప్పవచ్చు. బలులు యాగాలు చేస్తు ఆనాటి ప్రజలు అన్ని రకాల దేవుళ్ళకు పూజలు చేసేవారు. ఏది ఎలా ఉన్నా నిజమైన దేవుడనబడినవాడు జోక్యం చేసుకుని కొంతకాలం కొంచెం అధోగతి కలుగవలసివచ్చింది. వారికి మత నిష్ఠకలదు గాని, వారుకి నీతిలేదు; ఏదో ఆరాధిస్తున్నామని అంటున్నారేగాని నిజమైన దేవుని ఆరాధించలేదు సుమా?

తూరు మీదకు వచ్చిన తీర్పు ఒక ఉద్దేశాన్ని కలిగిస్తుంది మనకు: నిజమైన దేవుని ఆరాధించడమనేది, ఆయనకు సేవచేయడమనేది ఎంతో కోరదగినది, అలా చేసి జీవిత పరమార్థాన్ని ధృగుణీకృతం చేసుకోగల్గేదియు ఒక్కటే. అందరూ అభినందించదగిన కళనైపుణ్యాలు తూరుకున్నాయి. అంతేగాక అనేక దేశాల స్నేహ సహాయ సహకారాలున్నవి, దానికి తోడు ఒక సంపన్న దేశంగా భాగ్యాలతో విలసిల్లింది. తూరు దాని ప్రజలు మతపరమైన అనేక కార్యకలాపాల్లో నిమగ్నమైయున్నారు. అయినప్పటికి కూడ వారివారి పాపాన్ని బట్టి దేవుడు వారిని శిక్షించవలసివచ్చింది. ప్రతి దేశం కూడ మన ప్రభువు చెప్పినది తప్పకా

అనుసరించాలి అదేమనగా: "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును" (మత్తయి 6:33).

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ తూరును గూర్చిన దేవోక్తి ❖❖❖
### (23:1-18)

యెషయా 13-23 అధ్యాయాల వరకు యితర అన్య దేశాలకు సంబంధించిన దేవోక్తుల గురించిన నివేదికను అందించడం చూస్తున్నాము (అంత స్పష్టంగా చెప్పబడినప్పటికి 22వ అధ్యాయం మాత్రం యెరూషలేము మీది దేవోక్తి అయున్నది). తర్వాత 23వ అధ్యాయంలోని చివరి దేవోక్తి ముమ్మాటికి తూరు మీద వచ్చిన దేవోక్తియైయున్నది.

యెషయా దినాల్లో, కనానీయుల పట్టణమైన తూరు ప్రపంచంలోవున్న పట్టణాల న్నింటికంటే గొప్పదిగావున్నది. మధ్యధరా సముద్రంలో తూరు ఎంత గొప్ప ఓడరేవు. ఓడల నిర్మాణానికి సంబంధించిన కర్మాగారాలకు నిలయంగా ఉన్నది. ఈ తూరు పట్టణం ఫెనీకేకు రాజధానియైయున్నది. ఫెనీకేయులు సముద్రయానంలో ఆరితేరినవారు.

కొందరి అభిప్రాయంలో ఈ ఫెనీకేయులు దాదాపు బ్రిటీష్ ద్వీపాలవరకు సముద్రయానం చేశారంటారు. ఇంకా ఎంతోమంది ఈ ఫెనీకేయులు అమెరికా వరకూ వెళ్ళారని అంటున్నారు. *రీడర్స్ డైజెస్టు* అనే సంచిక కొన్ని సంవత్సరాల క్రితం దీని గురించిన ఒక వ్యాసాన్ని ప్రచురణ చేసింది. భూగర్భ శాస్త్ర పరిశోధకులు న్యూ ఇంగ్లాండులో బయలుకు సంబంధించిన శిలాఫలకాలను కనుగొన్నారు. అందుచేత ఫెనీకేయులు ఈ ప్రాంతాన్ని కూడ దర్శించారనడానికి రుజువులు లభిస్తున్నాయి.

ఓడల నిర్మాణం ద్వారా తూరు అత్యధిక లాభాలతో వాణిజ్యం కొనసాగించింది. ఆ ప్రాంతంలో పంటల కోసం భూమి లేదు, అందుచేత తూరు ప్రజలు బాగా పంటలు పండించి దేశాలపై వారి సరకులకు తూనికెకు సంబంధించిన ఎక్కువ చార్జీలు చేస్తూ ఆంక్షలు విధించేవారు. తూరును గూర్చిన దేవోక్తిలో అందుకే "... ఓడలారా అంగలార్చుడి ..." (1 వచనం) అంటూ ప్రారంభవుతుంది. ఈ ఓడలు ఎంత దూరమైనా ప్రయాణం చేయగలవు. అందుచేత తూరు బరువుల నిమిత్తం ఈ ఓడలను ఉపయోగించారనడానికి ఎలాంటి సందేహం లేదు. (యోనా తర్షీషుకు ఓడ నెక్కడం అంటే అది బహుశ స్పెయన్ దేశమైయుంటుందని మనం భావించవచ్చు.)

తూరు నాశనం ద్వారా వాణిజ్యపరమైన విధానం అంతా చిన్నాభిన్నం అయినది. ఈ తూర నాశనాన్ని గురించిన వార్త ఐగుప్తు చేరేసరకి ప్రజలు మహా ఆవేదనలో ఉండియున్నారు (5 వచనం).

సీదోను (2 వచనం) తూరుకు దాపులోవున్న పట్టణం. ఈ రెండింటిని కలిపి ప్రస్తావించడం తరచుగా చూస్తున్నాము. శత్రువు ద్వారా బలవంతంగా పట్టుకొనబడిన పట్టణమైనా "కన్యక కుమారి" (12 వచనం) అని తరచుగా పిలువబడుతుంది.

యెషయా దినాల్లో అష్షూరు బబులోను హస్తాల్లో అణగారిపోతుంది, తూరు రోజురోజుకు క్షీణిస్తుంది; కాని యెహెజ్కేలు 26వ అధ్యాయం తూరు యొక్క సంపూర్ణ నాశనం గురించి తెల్పుచున్నది. బబులోను వాడైన నెబుకద్నెజరు క్రీ.పూ. 587 నుండి 584 మధ్య కాలంలో తూరును పట్టుకున్నాడు. అప్పటికెల్లా యెరూషలేము కూలింది. అందుచేత తూరును కూడ పట్టుకోవడానికి అతడు నిశ్చయించాడు. ఆ పట్టణాన్ని ఆక్రమించుకొని దాని ప్రాకారాలను ధ్వంసం చేశాడు. బబులోను వారు చొచ్చుకొనివచ్చారుగాని ఆ పట్టణం మాత్రం నిర్జనంగా పాడుబడిన స్థితిలో ఉండుట కనుగొన్నారు. ద్వీపంలోని తీరానికి సమీపంగా ప్రతివాడు సొంతం చేసుకున్నారు. నెబుకద్నెజరు తీరాన్ని చేరుకొని ఆ పట్టణాన్ని ధ్వంసం చేశాడు, అయినను అతడు యిల్లు చేరుకోవాలి.

250 సంవత్సరాల తర్వాత (క్రీ.పూ. 332 సంవత్సరాలు), అలెగ్జాండర్ చక్రవర్తి తూరును పట్టుకోవాలని నిశ్చయించుకున్నాడు. ఆ పాత పట్టణం శిథిలాలను పూర్తిగా సేకరించి ఆ ద్వీపంనుండి తీరంవరకు ఒక వంతెనను నిర్మించాడు. ఇలా అతడు చేసి సాధించడంతో తూరు పూర్తిగా ధ్వంసమై తుడిచి పెట్టుకుపోతుందన్న లేఖనాల ప్రవచనాన్ని సంపూర్తి చేసి నెరవేర్చబడింది.